


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com





## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


శనివారం | 20 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 10


# మానుకోట కాంగ్రెస్ కంచుకోట

- ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ
- రాష్ట్రంలో కేడీ దేశంలో మోడీ
- బిజేపి,బిఆర్ఎస్ దొందూదొందే..
- ఓటడిగే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజేపిలకు లేదు
- సర్వశక్తులు ఒడ్డైనా బిజెపి, బిఆర్ఎస్‌లను బొందపెట్టాలి
- మరోపదేళ్లు అధికారంలో కాంగ్రెస్
- కెసిఆర్ త్వరలోనే కటకటాల పాలే
- సిఎం. రేవంత్ రెడ్డి

మహబూబాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర మహాసభ ను నిర్వహించారు.సభాధ్యక్షులు మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సి ఎం ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సి ఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మానుకోట పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అన్నారు.అసెంబ్లీ ఎన్నికల వేళ సోనియాగాంధీ హామీగా ఇచ్చిన ఆరుగ్యారంటీలలో ఐదు గ్యారంటీలను మిగతా 2లో..





## 15 మంది మైనర్ డ్రైవర్లను జువనైల్ హోంకు తరలించిన ట్రాఫిక్ పోలీసులు

8లో

## సరిహద్దుల్లో కాపలా ఉండే భద్రత బలగాలు మావోలపై ఉసి గొలుపుతున్నారు

- ఎన్‌కౌంటర్ భూటకం
- హత్య కాండను ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వం
- పౌర హక్కుల బంధు మిత్రుల సంఘం నేతల ఆరోపణ
- అశ్రునయనాల నడుమ క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం సుధాకర్ దంపతులకు కన్నీటి వీడ్కోలు
- ఎర్రజెండాలు విప్లవ గీతాలతో హోరెత్తిన చల్లగరిగ
- భారీగా తరలివచ్చిన అభిమానులు ప్రజాసంఘాల నేతలు



8లో

# మానుకోట కాంగ్రెస్ కంచుకోట

అమలుపరిచామని అన్నారు.పదేళ్ళు కేంద్రంలో అధికారం లో ఉన్న నరేంద్ర మోడీ నేతృత్వ బిజెపి ప్రభుత్వం బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు పై ఊసెత్తలేదన్నారు, మంజూరైన కాజీపేట పేట కోచ్ ఫ్యాక్టరీ ని లాహోర్ తరలించుకుపోయారని ఎద్దేవా చేశారు.ఆగస్టు 15,లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు.రాష్ట్రంలో కేడీ కెసిఆర్, దేశంలో మోడీ ఇద్దరూ దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకున్న అతేంద్రీయ శక్తులేనన్నారు.ములుగు గిరిజన యూనివర్సిటీ, జాతీయ హోదా మేడారం జాతర కు ఇవ్వకుండా ముష్టి కోట్లు ఇచ్చిన బిజెపికి,బి ఆర్ ఎస్ పార్టీలకు రాష్ట్రంలో ఓటడిగే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర మిచ్చిన సోనియమ్మ రుణాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ కు వేసి తీర్చుకోవాలన్నారు..త్యాగాల కుటుంబం ఇందిరమ్మ మనువడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గా జూన్ 9వతేదిన ప్రమాణ స్వీకారం చేసి డిల్లీ ఎర్రకోట పై మూడురంగుల జెండా ఎగురవేస్తామని అన్నారు.మెజారిటీ లో ఖమ్మం, మానుకోట పార్లమెంటు నియోజకవర్గాల మధ్యపోటీ ఉంటుందని, మిగతా 15 పార్లమెంటు నియోజకవర్గాలు లేవన్నారు. సర్వశక్తులు ఒడ్డెనా బిజెపి,బి ఆర్ ఎస్ లను బొందపెడుతామని ఆయన అన్నారు.ఇరవై మంది ఎమ్మెల్యేలు తనకు టచ్లో ఉన్నారన్న కెసిఆర్ కు మరో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని సవాల్ విసిరారు.కెసిఆర్ బిడ్డ కవిత బెయిల్ కోసం ఐదు సీట్లను త్యాగం చేసి బిజెపి తో చీకటి ఒప్పందం కుదుర్చుకుని దోబూచులాడుతున్నారని ఆయన అన్నారు.బి ఆర్ ఎస్ అభ్యర్థి కవిత తండ్రి ని అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటికి పంపించారు.ఇప్పుడు బిడ్డ కవితని ఇంటికి పంపే భాధ్యతను తీసుకోవాలని ఆయన అన్నారు. త్వరలోనే కెసిఆర్ పాపాల కు ప్రాయశ్చిత్తం జరిగి కటకటాల పాలవుతారన్నారు.మెదటి సారి గెలిచిన బలరాం నాయక్ ను సోనియా గాంధీ కేంద్ర మంత్రి గా చేశారు.ఈ సారి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే అంతకన్నా పైస్థాయి లో ఉంటారని అన్నారు.14మంది ఎంపిలను తీసుకెళ్ళి ఇండియా కూటమిని గెలిపిస్తామని ఆయన అన్నారు. వామ పక్షాల మద్దతు పై ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క అధ్యక్షతన కమిటీ వేశామని అన్నారు. మతోన్మాద బిజెపి ని తుది ముట్టడించేందుకు తప్పనిసరిగా వారి సహాయ సహకారాలు తీసుంటామని ఆయన అన్నారు.

**పదిహేను ఎంపి సీట్లు కాంగ్రెస్ గెలుపు ఖాయం .**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు .**





తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ అభ్యర్థులు పదిహేను సీట్లలో గెలువబోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశాభావం వ్యక్తం చేశారు.మానుకోట ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వరంగల్ మిర్చి చాలా హాట్.

**త్వరలోనే కెసిఆర్ కు ఘాటు తగిలిస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సిఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజీ సిఎం కెసిఆర్ పై ఘాటు విమర్శలు చేశారు.సిఎం రేవంత్ రెడ్డి ని లిల్లీపుట్ అన్న కెసిఆర్ కు వరంగల్ మిర్చి చాలా హాట్ గా ఉంటుందని,త్వరలోనే సి ఎం రేవంత్ రెడ్డి ఆ ఘాటు తగిలేలా చూస్తారని ఆయన అన్నారు.

**బలరాముడు బోళాశంకరుడు : మంత్రి సీతక్క**

బలరాం నాయక్ బోళాశంకరుడు ఎవరికి అన్యాయం చేయరని మంత్రి సీతక్క అన్నారు.ఎవరికి అపోహలు వద్దు,అన్నా చెల్లెళ్ళా కలిసున్నామని సీతక్క అన్నారు.దేశంలో రెండు సిద్దాంతాల మధ్య పోరాటం జరుగుతోంది.అహింసా మూర్తి గాంధీని చంపిన గాడ్సే శిష్యులకు, దేశంకోసం ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన త్యాగమూర్తులు మధ్య పోటీయేనని మనం ఎదుర్కొని రాహుల్ గాంధీని ప్రధాని అయ్యేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని అన్నారు.ఇప్పుడు పనిచేయని కార్యకర్తలు పార్టీ కి ఎప్పటికి అవసరం లేదని అన్నారు.బలరాంనాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారుడువేం నరేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,పాలకుర్తి ఎమ్మెల్యే యశ్వసిని రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం



వెంకట్రామ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకన్న,ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, ఎస్టీ కమీషన్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, నెహ్రూ నాయక్,నూకల నరేష్ రెడ్డి,యూ గే దర్ రెడ్డి, వెన్నం శ్రీకాంత్ రెడ్డి,పార్లమెంట్ పరిధి నాయకులు తదితరులు పాల్గొన్నారు





# నిస్వార్థ నాయకులను ఎన్నుకోండి

**ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి**

పరకాల, ఏప్రిల్ 19, సూర్య న్యూస్: ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని నీతి నిజాయితీ నిబద్ద గల ని స్వార్థ నాయకులను ఎన్నుకోవా లని ప్రజా సంక్షేమ వేదిక అధ్య క్షులు మడికొండ రఘుపతి అ న్నారు. శుక్రవారం వరంగల్ లో ఓటు హక్కుపై అవగాహన సద స్సు నిర్వహించారు. కార్యక్రమా నికి ము ఖ్య అతిథిగా హాజరైన రఘుపతి మాట్లాడుతూ రాబో యే ఎన్నికల్లో పేదల పక్షాన నిలిచే నాయ కులను సమాజ అభ్యున్న తికి ప్రజా సంక్షేమానికి పాటు పడే తత్వం కలిగిన వారిని గుర్తించి ఓటు వేయలన్నారు. ఓటు హక్కు ను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనకు కల్పించారని గుర్తు చేశారు.ఒక్క రోజు మనం వేసే ఓటు అయిదు సంవత్స రాలు సమాజ అభ్యున్నతికి ఉపయోగపడాలన్నారు.



కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు సమ్మయ్య, శనిగరపు శ్రీనివాస్ , కె. కిరణ్ కుమార్, జన్ను జయ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



చిట్యాల, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: కాంకేర్ జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతి చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్ కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, నియోజకవర్గ సమన్వయ కన్వీనర్ మార్క విజేందర్ లు పరామర్శించారు. మృతుని తల్లి రాజపోషమ్మకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తడక, కుమార్, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



## 25 సంవత్సరాల తర్వాతగా ఒకచోటికి చేరిన విద్యార్థులు

## పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందాలు

గోవిందరావుపేట, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్ సూర్య): చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలలో 25 సంవత్సరాల తర్వాత మిత్రులందరూ ఒక చోటికి చేరి ఆ పాత మధురాలను నెమరు వేసుకున్నారు. విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ వారి పాదాలకు వందనాలు చేసుకుంటూ, తమ ఉన్నత స్థితికి దోహదపడిన ఉపాధ్యాయులను వారి శక్తి మేర గౌరవించుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చల్వాయి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 1998 – 1999 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత సిల్వర్ జూబ్లీ వేడుకలను అదే పాఠశాల నిర్వహించుకున్నారు. ఈవెంట్ ఆర్గనైజర్ గుండేటి సతీష్, ఉపాధ్యక్షులు కూరెల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రమేష్, కోశాధికారి రామిడ్డి ప్రసాద్ లు ఈ ఆత్మీయ సమ్మేలానికి అన్ని రకాలుగా శ్రమించి విద్యార్థులందరినీ ఒక చోటికి చేర్చడంలో విజయం సాధించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను అప్పటి వ్యవహార శైలి గుర్తు చేసుకుంటూ విద్యార్థులందరూ ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమం సజావుగా నడిపించిన కన్నోజు సునీల్ కుమార్, హరికృష్ణ, అనుష, దుర్గ, శ్రీదేవి, శిరీషలకు మిత్రబృందం ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.2



## దిగుబడి అంచనాకు పంట కోత ప్రయోగం



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్19,మేజర్ న్యూస (సూర్య): దిగుబడి అంచనా వేసేందుకు వరిలో కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అర్థగనాంక శాఖ కార్యాలయ సహాయ గణాంక అధికారి కేశవరావు అన్నారు.మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామం లో శుక్రవారం వరి పంటకోత ప్రయోగం నిర్వహించారు గ్రామానికి చెందిన సోలం లక్ష్మి సన్న రకాన్ని సాగు చేశారు.ఆ పంటను ఎంపిక చేసిన అధికారులు పావుగుంట విస్తీర్ణంలో వరిని కోసి ప్రయోగం చేశారు ఇందులో 8.130 కిలోల ధాన్యం దిగుబడి వచ్చినట్లు గుర్తించారు పంటకోత ప్రయోగాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తద్వారా యాసంగి 2024 సంబంధించిన పంట దిగుబడి అంచనా వేస్తున్నామని వివరించారు పంటకోత ప్రయోగాలు పర్యవేక్షకుల సమక్షంలోనే జరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపరీతమైన ఎండల మూలంగా నీటి ఎద్దడితో పంట దిగుబడి సమస్యలు ఉన్నాయని వాటికి సంబంధించిన సలహాలు సూచనలు రైతులకు తెలియజేసి మరింత దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్,మండల ప్రణాలిక గణాంక అధికారి.భాగ్యశ్రీ, డివిజనల్ ఉప గణాంక అధికారి.కృష్ణారావు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ స్కూల్ డే



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 19,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని ఆరు అంగన్వాడీ కేంద్రాలు కలిసి స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్కూల్ డే నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీడీపీవో ఫ్లోరెన్స్ ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ సెంటర్లలో జరిగే ప్రీ స్కూల్ డే విశిష్టత గురించి వివరించారు.అనంతరం 3,4 వయసుగల పిల్లలకు అసెస్మెంట్ కార్డులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ దివ్య,పంచాయతి కార్యదర్శి తిరినగరి శ్రీకాంత్,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## 'ముద్ధసాని' వివాహ వేడుకల్లో పాల్గొన్న పెది

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి – శారద రెడ్డి దంపతుల కుమారుడు రాహుల్ రెడ్డి వివాహం అనుముల మోహన్ రెడ్డి–రాణి రెడ్డి దంపతుల కూతురు సుచిత రెడ్డితో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి గీతారెడ్డి, శరత్ చంద్రారెడ్డి, చెన్నారావుపేట సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, బానోతు ఫూల్ శంకర్, జంగిలి రాజు, జున్నుతుల మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సోమేశ్వర ఆలయ

## కళ్యాణమండపం ప్రారంభోత్సవం

పర్వతగిరి (ఏప్రిల్ 19) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామంలో సోమేశ్వర ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపమును శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. చెర్వీరాల సోమ నరసయ్య చంద్ర కళ దంపతులు సోమేశ్వర కళ్యాణ మండపాన్ని సోమయ్య వారి తల్లిదండ్రు లు సత్యమ్మ రత్తయ్య జ్ఞాపకార్థం 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేశారు. ఇట్టి కల్యాణ మండపాన్ని శుక్రవారం ప్రారంభోత్సవం చేసి గ్రామ ప్రజలకు అప్పగించారు.హనుమాన్ భక్తులు మాలలు వేసుకొని ప్రతి సంవత్సరం ఆలయం వద్ద నీడ లేక ఇబ్బంది పడేవారు అది చూడలేక స్వాముల కోరిక మేరకు గ్రామంలో నిరుపేద కుటుంబాలు పెళ్లి చేసుకోవడానికి అందుబాటులో ఉండాలని ఆలోచించారు సోమేశ్వర కళ్యాణ మండపం కంటే ముందు సోమేశ్వరాలయాన్ని నిర్మాణం చేయించారణి దాతలు తెలిపారు. ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద నవగ్రహ విగ్రహ ప్రతిష్ట చేయించారు సోమనర్సయ్య గత ఆరు సంవత్సరాల నుండి గ్రామానికి 40 లక్షల విరాళంతో దేవస్థానలకు సేవలు చేసుకుంటూ వస్తున్నర అని గ్రామస్తులు తెలిపారు.సోమేశ్వర కళ్యాణ మండపం నిర్మాణం చేసి గ్రామానికి అంకితం చేసినందుకు గ్రామ పెద్దలు తక్కలపల్లి నారాయణరావు భాస్కర్ రావు బొంపల్లి దేవేందర్ రావు హనుమాన్ మాలదారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనివారిని ఘనంగా సన్మానించుకున్నారు

## గుడిసె వాసులకు ఇందిరమ్మ

## ఇండ్లు మంజూరీ చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి



కురవి ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవి శివారులో సిపిఐ ఆధ్వర్యం లో వేసిన గుడిసె వాసులునిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లు సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, ఇండ్లు మంజూరీ చేయక తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల కమ్యూనిస్టులు ప్రభుత్వ భూములను గుర్తించి పేదలచే ఇండ్లను వేయించటం జరిగిందని,గత పది నెలల క్రితం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి అక్కడి ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మతతత్వ,విభజన,విద్వేష రాజకీయాలను నడిపి కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా ప్రజల సొమ్మును దోచుపెట్టినటిఆర్ఎస్,బిజెపి పార్టీలకు ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న పోగుల శ్రీనివాస్ గౌడ్ తురక రమేష్ బూర్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో ములుగు సైబర్ క్రైమ్ డిఎస్పి పూజలు



గణపురం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ములుగు సైబర్ క్రైమ్ డిఎస్పి జిల్లా ఇన్చార్జి సందీప్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించారు. అనంతరం డిఎస్పీకి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట కటుకూరి నరేందర్ తదితరులు ఉన్నారు.

## ఏటీఎం ..ఎనీ టైం మూయడం




గీసుగొండ మేజర్ న్యూస్,ఏప్రిల్ 19. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఏటీఎం గత మూడు సంవత్సరాలుగా పనిచేయక పోవడంతో ఖాతాదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరంగా డబ్బులు అవసరం ఉంటే తీసుకోలేని పరిస్థితి ఉందని . చాలా దూరం వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు ఏ.టీ.ఎం ను మరమ్మత్తు చేయంచి ప్రజలకు ఏటీఎం సేవలు అందించాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు



కురవి ఏప్రిల్19, మేజర్ న్యూస్ (సూర్య): సీరోల్ మండల కేంద్రము వరి ధాన్యం కొనుగోలు కేంద్రంనుజిల్లా వ్యవసాయ అధి కారి అభిమన్యుడు సందర్శించారు.ఈ సందర్భంగా అభిమన్యుడు మాట్లాడుతూ రైతులు వడ్లను కొనుగోలు కేంద్రానికి తరలించే ముందే ధాన్యాన్ని శుద్ధి చేసుకుని మట్టి పెళ్ళలు 1.0%,చెత్త ఇతర ధాన్యం గింజలు 1.0%, చెడి పోయిన రంగు మారిన గింజలు 5.0%,ముడుచు కుపోయి గింజలు 3.0%,తేమ శాతం 17% ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ జై శ్రీ , డిపిఎం నళిని , ఏపిఎంసత్యనారాయణ,మండల వ్యసాయాధికారి మంజు ఖాన్ , సి సి రామారావు ఏఈఓ శిరీష మరియు రైతులు పాల్గొన్నారు.

# నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్,పుస్తకాల పంపిణి

### ప్రేరణ, కెరీర్ గైడెన్స్, ఐఐటీ జెఇఇ అవగాహన సదస్సు

### మిషన్ విద్య విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాం




ఇనుగుర్తి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్న ముప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి, ప్రేరణ, కెరీర్ గైడెన్స్, ఐఐటీ జెఇఇ అవగాహన సదస్సు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ - మిషన్ విద్య విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాం, చిన్న ము ప్పారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న ముప్పారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్- మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ, మరియు కెరీర్ గైడెన్స్, ఐఐటీ జెఇఇ ఎక్సమ్ అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన, ఎన్.ఎఫ్. హెచ్.సి. ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ - మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్య మరియు జీవితంలో పెట్టుకోవల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసిన ప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చు. ఉపాధ్యాయుల మరి యు తల్లితండ్రుల మాటలు విద్యార్థులు తప్పకుండ విని, పాటించాలి. గమ్యాన్ని చేరుకోనే ప్రయత్నంలో ఎన్నో అవంతరాలు వస్తుంటాయి, అయినప్పటికి వాటిని ఎదుర్కున్నప్పుడే అవి అనుభావాలుగా మారి జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి విలవుతుందని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ఆ కాలంలో ఎన్నో కష్టాలు అనుభవించిన, ఆ అవంతరాలను దాటి ప్రపంచం మెచ్చే మేధావిగా పేరు పొందడానికి కారణం అతనికి చదువు పట్ల ఉన్న ప్రేమ మరియు పట్టుదలని ప్రేరణ ఇచ్చారు. అలాగే ఐఐటీ జెఇఇ, జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షల అవగాహన కల్పించారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు ఎప్పుడు చేయూతగ ఉంటుంది.ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387 కి సంప్రదించవచ్చు అని సుమన్ తెలియజేసారు.ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ రెడ్డి మరియు ఫౌండేషన్ కోఆర్డినేటింగ్ ఉపాధ్యాయులు ఎ.రమేష్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మరియు దాత సురేష్ బిజ్జం బెంగళూరు సహకారం మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాం కి వచ్చిన ఫౌండేషన్ సభ్యుడు సుమన్ ఇచ్చిన గైడెన్స్ తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఇస్లావత్ సుమన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ రెడ్డి, రమేష్, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ



ఖానాపూర్ ఏప్రిల్ 19, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన పోనుగోటి శ్రీనివాస్ ప్రేమలత దంపతుల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులు ప్రవీణ్ రావు, దివ్యలను ఆశీర్వదించిన ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు లతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన




గణపురం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల సందర్భంగా పాఠశాలలో అవగాహన కార్య క్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

అగ్నిమాపక యంత్రంతో పాఠశాలకు వచ్చి అగ్నిమాపక చర్యలు. ఇంటిలోని వంట గదిలో గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు వివరించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అగ్నిమాపక శాఖ పోలీసుల గ్యాస్ లో నుంచి మంటలు వెలువడితే మంటలను ఆర్పి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతోపాటు పరిసరాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ఆపరేటర్ శంకర్, ఫైర్మెన్ కళ్యాణ్ణి, రవి , ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ




మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ రెండవరోజు అయిన శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ములుగు నియోజకవర్గం, మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక బలరాం నాయక్ s/o లచ్చు నాయక్ 60 సం.లు మహబూబాబాద్ ఎమ్మెల్యే, డాక్టర్ బానోత్ మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, వెన్నం శ్రీకాంత్ రెడ్డి లతో కలసి 2 సెట్ల నామినేషన్ ను, పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గ తండ్రి సత్యనారాయణ 35 సం. లు, 1 సెట్ నామినేషన్ ను, ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం ,ముదిగొండ గ్రామానికి జాటోత్ రఘు నాయక్ తండ్రి లాల్ సింగ్ 32 సం. లు 1 సెట్ నామినేషన్ ను, నర్సంపేట నియోజకవర్గం, ఇటుకాలపల్లి గ్రామం, ఏనుగుల తండా కు చెందిన స్వతంత్ర అభ్యర్థి బోడ అనిల్ నాయక్ తండ్రి మంగ్య 1 సెట్ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ రోజు మొత్తంగా 4 నామినేషన్లు దాఖలు కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండురోజులకు గాను 5 నామినేషన్లకు గాను 6 సెట్ల పత్రాలు దాఖలు అయినాయి. ఈ నామినేషన్ ప్రక్రియలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ, ఎం.డేవిడ్, ఆర్డీఓ లు అలివేలు, నరసింహరావు, ఎం.ఆర్.ఓ లు భగవాన్ రెడ్డి,దామోదర్, శ్వేత,




సునీల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.












## సర్వాయి గ్రామంలో వైద్య శిబిరం


కన్నాయిగూడెం, ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య): శుక్రవారం రోజున కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మదర్ చైల్ హెల్త్ ఎపిడమిక్ టీం కన్నాయిగూడెం వైద్యులు గిరిబాబు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ఏటూరునాగారం ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో శరీరనొప్పులతో బాధపడుతున్న రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఇదే విధమైన వ్యాధులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. త్వరలోనే ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం రోజున సర్వాయి గ్రామంలో కీళ్ళ నొప్పులు మరియు జ్వరంతో బాధపడుతున్న వాళ్ళకి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజువాణి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ మరియు ఆశాలు పాల్గొన్నారు.



## విప్లవ వనంలో గంజాయి మొక్కల మారిన రామ్ సింగ్

### అమరుడు ముక్తార్ పాషా ఆశయాలను
### తుంగలో తొక్కిన విప్లవ ద్రోహి రామ్ సింగ్
### కార్మిక ద్రోహుల్ని ఉపేక్షించేది లేదు

బయ్యారం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శంకు ఫ్యాక్టరీల కార్మికులతో ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,జి అనురాధ జనరల్ బాడీ సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత 40 ఏళ్ల క్రితం ఇల్లందు నుండి మహబూబాబాద్ వరకు ఉన్న పెంకు పరిశ్రమలలో ఎంతో కష్టపడి అమరుడు ముక్తార్ పాష యూని యన్ ఏర్పాటు చేశాడని దీనిని విప్లవ కార్మిక సంఘంగా నిలిపి అనేక హక్కులు,సౌకర్యా లు సాధించి పెట్టాడని ఆయన వెంట తిరిగి తులసి వనంలో గంజాయి మొక్కల రాంసింగ్ మారి కార్మికులకు తీరని ద్రోహం చేశాడని,వ్యక్తిగత పనిపద్ధతి స్వార్ధం,కార్మిక హక్కుల తాకట్టుపెట్టి,యూనియన్ నిధులను స్వాహా చేయడం, పెంకు కార్మికులకు నష్టం చేసేందుకు పాల్పడినందుననే తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతల నుండి,ఐఎఫ్ టియు రాష్ట్ర కమిటీ నుండి బానోతు రాంసింగ్ ను,ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుండి ఆ రెల్లీ కృష్ణను బహిష్కరించినట్లు భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ తెలిపారు. 2020 వరకు కామ్రేడ్ పాషన్న నాయకత్వంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ పని చేసిందని నాడు రాంసింగ్ తల్లి చాటు పిల్లగా ఉండి పాష మరణాంతరం యూని యన్ అధ్యక్షుడైన కామ్రేడ్ జే. సీతారామయ్యను గుర్తించకుండా యజమానులతో కుమ్మక్కయి పైరవీలు,స్వార్థంతో గత 4 సం.రాలుగా కార్మికుల సభ్యత్వా లక్షలాది రూపాయలు స్వాహ చేశాడని ఆమె తెలిపారు.యూనియన్, ఐఎఫ్ టియు గత నాలుగు సంవ త్సరాలుగా కార్మికుల నుండి వసూలు చేసిన డబ్బులకు లెక్కలు చూపించాలని,యూనియన్ నిధులను బ్యాంకులో జాయింట్ అకౌంట్ గా వేయాలని పలుసార్లు నిర్ణయం చేసినప్పటికీ రామ్ సింగ్ దాని ని అమలు చేయకుండా అడ్డుకున్నాడని ఆమె తెలిపారు. వేతన ఒప్పందాల సమయంలో కార్మికులను తప్పుదారి పట్టించి యజమానులతో రహస్య ఒప్పందం చేసుకొని తక్కువ ఒప్పందాన్ని చేసేందుకు తద్వారా యజమానుల కు లబ్ధిచేకూర్చేందుకుప్రయత్నించా డని దీనిని తీవ్రంగా మందలించింద ని అయినప్పటికీ ఆయన వైఖరిని మార్చుకోకుండా 2024లో కూడా యాజమాన్యం అనుకూల వైఖరిని ప్రదర్శించాడని ఆమె తెలిపారు. కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి ఆయనను సరి చేసేందుకు గట్టిగా ప్రయత్నించటంతో ఆయన ను సంస్థ నుండి బహిష్కరిస్తున్నట్లు అనురాధ తెలిపారు.అమరుడు కామ్రేడ్ ముక్తార్ పాష అన్న స్థాపించిన తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ పెంకు కార్మికుల ప్రయోజనాల నెరవేర్చేందుకు హక్కులు,సౌకర్యాలు,మెరుగైన వేతనాలు సాధించేందుకు కార్మికు లందరూ ఐక్యంగా ఉండాలనియాజ మాన్య తొత్తుగా కార్మిక ద్రోహిగా మారిన రాంసింగ్ కుటీల ప్రయత్నా లను తిరస్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, శివారపు శ్రీధర్,ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎల్.విశ్వనాథం బయ్యారం ఏరియా ఐఎఫ్ టియు కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వర రావు,తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకర్, అధినారాయన,కోటయ్య,వైబాగుల శ్రీను,పాష,రాజు,సాంబ, లక్ష్మయ్య రాంబాబు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

### నాడు దోపిడీ.. నేడు అభివృద్ధి

### ధర్మపాలనే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జీవిత లక్ష్యం

### కాంగ్రెస్ కు ఓటు వేస్తే అభివృద్ధికి వేసినట్లే

### ఇతర పార్టీలకు ఓటు వేస్తే బూడిదలో వేసినట్లే

### కడియం కావ్యకు భారీ మెజార్టీని అందిస్తాం

### పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ మాదాసి శ్రీధర్



ఆత్మకూర్ ఏప్రిల్ 19 (సూర్య న్యూస్): పరకాల నియోజకవర్గం లో భూ కబ్జాలు, బినామీ పేర్లతో నాసిరకము పనులు చేసి దోపిడీ చేసిన వారి మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే గోసపడుతామని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరైన నికర్షణ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు అందిస్తామన్నారు. గత పది సంవత్సరాల పాటు పరకాల నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల జీవితాలతో చెలగాటమాడిన విషయం మర్చిపోలేదన్నారు. మళ్లీ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న టీఆర్ఎస్, మతతత్వ బిజెపి నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు ఇస్తాము అనేవారు ఓట్ల కోసము వస్తే తగిన బుద్ధి చెప్పాలని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ధర్మపాలనే రేవూరి ప్రకాష్ రెడ్డి జీవిత లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి అఖండ మెజార్టీని అందించాలని కోరారు. పరకాల నియోజకవర్గ ప్రజలకు కావలసిన మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అందించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రణాళిక రూపొందించారన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఒక సేవకుడిలాగా పని చేస్తున్నాడని కొనియాడారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మండల నాయకులు మార్త కేదారి, వడ్డేపల్లి వేణు ,రాసమల్ల రామకృష్ణ, కుమార్,గుర్రం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### డిసిసిబి ఛైర్మెన్ విజయమ్మ



వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరిగా జరుగుతుందని ములుగు డిసిసిబి ఛైర్మెన్ విజయమ్మ అన్నారు.శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ పీడీగా పని చేసిన సంఘ చేరాలు ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక అధ్యక్షతన ఏర్పాటు చేయగా డిసిసిబి చైర్మన్ హాజరై మాట్లాడారు. గత 38 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితాన్ని సంతోషంగా పూర్తి చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందడం అనేది అదృష్టంగా భావించాలన్నారు.జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో పేరును సాధించి ఎందరో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేసిన చీరాల సేవలు అభినందనీయమని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన వృత్తిని కొనసాగించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం కూడా సంఘ చేరాలుకే సాధ్యమైంది అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువాలతో పుష్ప గుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ శ్రీనివాసులు, మాజీ ఎంఈఓ ఐలయ్య, పీఈటీలు బలరాంరెడ్డి సారయ్య మల్లయ్య శరత్ శ్రీధర్, లక్ష్మీనారాయణ వేణు ఉపాధ్యాయులు బాబురావు, సాలేంద్రంసార్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే విప్లవకారులను ఆదరించండి



డోర్నకల్ ఏప్రిల్ 19: మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసే విప్లవకారులను ఆదరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్.లింగన్న కోరారు. డోర్నకల్ లో మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతతత్వ బిజెపి పార్టీని ఓడించాలని కోరారు. మహబూబాబాద్ డివిజన్లోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 11 వేల ఎకరాల పోడు భూము లకు పట్టాలిప్పించిన ఘనత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకే దక్కుతుం దన్నారు.పాలకులు నిరుద్యోగాలకు యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో విఫలమైందని మండిపడ్డారు.మోదీ పది సంవత్సరాల అధికా రంలో ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిం చాడని తెలిపారు. కరోనాకాలంలో ప్రజలు,రైతులు నానా ఇబ్బందులు పడుతున్న గాని మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. మతం పేరుతో గిరిజనులు, దళితులు,మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దోపిడి పాలకవర్గాన్ని మతతత్వ శక్తులను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ. వెంకన్నను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాడే విప్లవకారుల పక్షాన ప్రజలు ఉండవలసిన అవసరం ఉందని కోరారు.ఈ సమావేశంలో సామ.పాపయ్య నాగుపండి.భాస్కర్, నున్న.ఉపేందర్, చింతల. సత్యంచిన్నం. వెంకన్న, గుండు నాగన్న గోసుల హనుమయ్య చింతల వాసయ్య మల్లయ్య వెంకన్న సత్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు కుటుంబానికి

## పలువురు పరామర్శ



పర్వతగిరి (ఏప్రిల్ 19) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలో వెలుగు న్యూస్ పేపర్ జర్నలిస్టుగా చేస్తున్న దొడ్డ శ్రీనివాస్ తండ్రి సోమయ్య ఇటీవల మృతి చెందారు. వారి స్వ గ్రామం రాయపర్తి మండలం కొత్తూరు నందు పర్వతగిరి మండలం టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎం డి సర్వర్ పిఎసిఎస్ ఛైర్మన్ మనోజ్ గౌడ్ వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు టిఆర్ఎస్ అడ హాక్ కమిటీ చైర్మన్ ఏడ దొడ్ల జితేందర్ రెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ యుగంధర్ రావు రైతు సమన్వయ సమితి సభ్యులు చినపాక శ్రీనివాస్ బీసీ నాయకులు గోనె సంపత్ బొట్ల మధు తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన

## పర్వతగిరి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి ( ఏప్రిల్ 19) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రం లోని జే ఆర్ ఆర్ గార్డెన్ లో జరిగిన చిర్ర సుమన్ మహేశ్వరి వివాహ మహోత్సవంలో మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు జిల్లా పరిషత్ నెంబర్ మహమ్మద్ సర్వర్ మండల బీసీ నాయకులు గోనె సంపత్ పూసల సంతోష్ చీదురు తిరుపతి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన సుతారి భాను ప్రకాష్ బైక్ పై నుండి పడి వైద్యం పొందుతూ మృతి చెందిన భాను ప్రకాష్ దశదిన కర్మలకు వారి తల్లిదండ్రులు సుతారి చంద్రకళ–పొట్టయ్యలకు ముప్పనపల్లి సహాయనిధి టీం అధ్యక్షుడు అబ్బు సతీష్ ఆధ్వర్యంలో 6వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు తమల సమ్మయ్య గౌడ్, పుణెం సంపత్ కుమార్, గ్రామ పెద్దలు చేల నాగేశ్వరరావు, చేల సమ్మయ్య, పూనెం రామయ్య, మల్లెల రవి, పూనెం రవి, సుతారి కాంతారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలి..!

**- బిజెపికి ఎందుకు ఓటు వేయాలో మందకృష్ణ చెప్పాలి....**

**- దళితులపై దాడులు దౌర్జన్యాలు**

**- పెరిగినందుకా..?**

**- ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నందుకా?**

**- దేశంలో నిరుద్యోగాన్ని పెంచినందుకా..?**

**- లౌకిక ప్రజాస్వామ్య వాదులను గెలిపించాలి..!!**

**- కేవీపీఎస్ మండల విస్తృతస్థాయి సమావేశంలో**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు**

మరిపెడ,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలని వారిని ఓడించడమే సామాజిక శక్తులకు కర్తవ్యంగా పని చేయాలని, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు సామాజిక శక్తుల కర్తవ్యం అనే అంశంపై విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో మనుస్మృతి శక్తులకు రాజ్యాంగ శక్తులకు మధ్య ప్రధాన పోటీ నెలకొని ఉందని మనుస్మృతి వారసురాలుగా ఉన్న బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.బిజెపి 10 ఏళ్ల పాలనలో దళితులపై 300 రేట్లు దాడులు పెరిగాయన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని,అన్ని రంగాల్లో దేశాన్ని అట్టడుగుకు చేర్చిన బిజెపి విధానాలు దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు లేకుండా చేయాలని బిజెపి సర్కార్ యోచిస్తుందని తద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందని విమర్శించారు. 2018 సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచార నిరోధక చట్టంను నీరు గార్చే కుట్రలు కుతంత్రాలు బిజెపి చేసిందన్నారు.దానికి వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటన రావడంతో తోకముడిచిందన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికి ప్రమాదగంటికలు మోగుతాయని పేర్కొన్నారు. మనుస్మృతి చాందస భావాలను దేశంలో పెంచి పోషిస్తూ రాజ్యాంగ రద్దుకు కుట్ర చేస్తుందన్నారు.ఇప్పటికే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పనికిరాదని పలుమార్లు ఆర్ఎస్ఎస్ బీజేపీ లు ప్రకటించయన్నారు.బిజెపి 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని కర్ణాటక బీజేపీ చెప్పడాన్ని సామాజిక శక్తులు గుర్తుపెట్టుకోవాలన్నారు.మత విద్వేషాలు రెచ్చగొట్టడం రాజకీయాల్లోకి మతాన్ని దేవుడిని తీసుకొచ్చి మెజారిటీ ప్రజల ఓటు బ్యాంకును కబ్జా చేయాలని బిజెపి చూస్తుందన్నారు.విద్యా ఉపాధి వైద్యం వంటి ప్రజల మౌలిక అవసరాలను మరుగున పెట్టి మత ఉద్రిక్తతలు అభద్రతల చుట్టూ దేశాన్ని నడిపిస్తుందన్నారు. రాష్ట్రపతి ద్రౌపతి మురుమును ఓ గిరిజన మహిళ కాబట్టే నూతన పార్లమెంటు భవనం,రామ మందిరం ప్రారంభానికి ఆమెను బీజేపీ అనర్హురాలుగా ప్రకటించిందని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలించాల్సిన బిజెపి పాలకులు మనుస్మృతి అడుగుజాడల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట ఏమైందని ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.స్విస్ బ్యాంకు లోని నల్లధనం వెలికి తీసి ప్రతి పౌరుడికి 15 లక్షల రూపాయలు ఇస్తామన్న మాట పదేళ్లలో ఎందుకు సాకారం చేయలేదని విమర్శించారు.ఏ పార్టీలో ఉన్న వాళ్ళందరూ ఆ పార్టీలోనే ఉంటూ బిజెపికి ఓటు వేయాలని మందకృష్ణ మాదిగ వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.బిజెపికి ఎందుకు ఓటు వేయాలో మందకృష్ణ మాదిగ వైఖరి చెప్పాలన్నారు. దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరిగినందుకా..? రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నందుకా..? ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నందుకా? దేశంలో నిరుద్యోగాన్ని పెంచినందుకా..? ఎలక్ట్రాన్ బాండ్స్ పేరిట బిజెపి ఖజానా నింపినందుకా.. ?మందకృష్ణ మాదిగ బదులు ఇవ్వాలన్నారు. గొర్రె కసాయి వాడిని నమ్మినట్లుగా మందకృష్ణ మాదిగ నరేంద్ర మోడీని నమ్ముతూ అవకాశవాదంగా మాదిగల ఓట్లను బిజెపికి రాబట్టే ఒక పావుగా మారాడని చెప్పారు.

అట్టడుగు పేదలైన మాదిగలు ఎట్టి పరిస్థితులలో బిజెపికి ఓటు వేయొద్దన్నారు. బిజెపిని ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, రిజర్వేషన్లు పరిరక్షించుకోవడం దేశ సమైక్యతను చాటాలన్నారు.అనేక సామాజిక ప్రజా ఉద్యమాలకు విరోచిత వీర తెలంగాణ సాయుధ పోరాటానికి పురిటి గడ్డ అయిన తెలంగాణ లాంటి గడ్డపైన మనువాద మతోన్మాదుల ఆటలను సాగనివ్వకుండా చూడాలన్నారు.రాజ్యాంగ రక్షకులుగా దేశభక్తులుగా బిజెపి ఓటమి కోసం కృషి చేయాలని చెప్పారు. 400 పార్లమెంటు సీట్లు గెలుస్తామని బిజెపి మైండ్ గేమ్ ఆడుతుందని నార్త్ ఇండియాలో బిజెపికి ఎదురుగాలి వీస్తుందని బిజెపి వ్యతిరేక శక్తులు ఇండియా కూటమి ఐక్యంగా ముందుకు సాగుతున్నదాని చెప్పారు. బిజెపి ఓటమి భయంతోనే మూడు రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లకి పోటీకి పెట్టలేదని చెప్పారు.బిజెపిని ఓడించడమే లౌకిక ప్రజాస్వామ్యక శక్తులు ఐక్యం కావాలని కోరారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య,మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ మాజీ జిల్లా నాయకులు పాల్వాయి దుర్గయ్య, నాయకులు గంగుల వెంకటేష్, బాష్పంగు వికాస్, చర్మకారుల సంఘం మండల అధ్యక్షులు బాష్పంగి భిక్షం, వడ్లకొండ ఉప్పలయ్య, అనపర్తి ఉపేందర్, చింత వెంకటేష్, దాసరి వెంకన్న, కందుకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

## వివరాలు వెల్లడించిన నెక్కొండ సిఐ చంద్రమోహన్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు నెక్కొండ సిఐ చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మండల మల్లికాంబ భర్త మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆమె నివాసముంటున్న ఇంటిని వదిలి అదే కాలనిలో వేరే ఇంట్లో అద్దెకు ఉంటుంది. వదిలి పెట్టిన ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన కోల నరసయ్య ఆదివారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి బీరువాను సైతం పగలగొట్టి అందులో ఉన్న తులం బంగారం, 30 తులాల వెండి, 50 కిలోల బియ్యంను దొంగిలించుకు పోయినట్లు తెలిపారు. దీంతో బాధితురాలు మండల మల్లికాంబ సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోనాపురం గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా నర్సయ్య కనిపించగా అతన్ని పూర్తిస్థాయిలో విచారించగా అసలు విషయం బయటపడిందన్నారు. దొంగిలించిన తులం బంగారం, 30 తులాల వెండి, 50 కిలోల బియ్యంను చెన్నారావుపేట గ్రామానికి చెందిన తన చెల్లె మాచర్ల జమున ఇంట్లో




దాచిపెట్టినట్లు తెలిపాడు. వెంటనే ఇంట్లో దాచిపెట్టిన బంగారం, వెండి, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడు నరసయ్య పై కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.ఈ కేసును త్వరగా చేదించిన ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ పోలీస్ సిబ్బందిని సిఐ చంద్రమోహన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుల్లు సురేష్, సల్మాన్ పాషా, నరేష్, యాకయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మద్ కుర్షిద్ కుటుంబానికి పర్వతగిరి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

పర్వతగిరి (ఏప్రిల్ 19 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని మహమ్మద్ కుర్షిత్ కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం ప్రమాద వశాత్తు తన కాలుకు గాయం అయినది. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు సర్జరీకి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాసు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామచంద్రు ఏం సి డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు జిల్లా పరిషత్ సభ్యులు ఎండి సర్వర్ నాయకులు మహమ్మద్ అలీ సాయి కృష్ణ దొంగ సాంబయ్య పాల్గొన్నారు



## కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా కుక్కల విజయ్ కుమార్



పరకాల, ఏప్రిల్ 19, సూర్య న్యూస్: పరకాల కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన గౌరవ అధ్యక్షులుగా కుక్కల విజయ్ కుమార్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుక్కల విజయ్ కుమార్ నూతన గౌరవ అధ్యక్షునిగా ప్రతిపాదించగా మార్కెట్ అధ్యక్షురాలు ఏకు కేత, ప్రధాన కార్యదర్శి పైస శశి,మాజీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవంగా తీర్మా ణం చేశారు. ఈ సందర్భంగా కుక్కల విజయ్ కుమార్ మాట్లాడు తూ మార్కెట్ సమస్యల పరిష్కారాని కై గత 15 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నా పై ఉంచిన నమ్మకాని వమ్ము చేయకుండా మార్కెట్ సమస్య లపై అభివృద్ధికి కృషి చేస్తానని విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏకు కేత, పైస శశిరేఖ, మంద సునీత, కుక్కల రమేష్, కక్కు రాజు మొలు గూరి స్వాతి, నెరేళ్ల స్వరూప, శ్రీధర్, ఏకు రఘుపతి, ఏకు కృష్ణ , నాగరాజు, బొట్ల నరేష్, స్వరూప, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖర్చుల రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి

### ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్



పరకాల, ఏప్రిల్ 19, సూర్య న్యూస్: ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల రికార్డుల ను పటిష్టంగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ పార్లమెంటరి నియోజకవర్గానికి వ్యయ పరిశీలకులుగా నియమితులైన దిలీబన్ పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలోని కటాక్షపూర్ ఎస్ఎస్టి తనిఖీ కేంద్రాన్ని పరకాల ఆర్డిఓ , ఏఆర్ఓ కె . నారాయణ తో కలిసి సందర్శించారు. అనంతరం తనిఖీ కేంద్రంలోని రిజిస్టర్ల ను పరిశీలించి అక్కడున్న అధికారులతో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం పరకా ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల నమోదు తీరు ను పరిశీలించారు. అకౌంటింగ్ టీంలు నమోదు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమర్థ నిర్వహణ కు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయు రాజకీయ పార్టీలు , అభ్యర్థుల అమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వియస్టి, వివిటిలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## 15 మంది మైనర్ డ్రైవర్లను జువనైల్ హోంకు తరలించిన ట్రాఫిక్ పోలీసులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 19 ,మేజర్ న్యూస్: ఎలాంటి లైసెన్స్ లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 15మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు జువనైల్ హోమ్ కి తరలించాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఎలాంటి లైసెన్సులు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 38 మైనర్ డ్రైవర్లు గుర్తించి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా 15 మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు జువనైల్ హోం కు తరలించాల్సిందిగా న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. మరికొద్ది మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.

## ఓటు వేసి సుస్థిరమైన ప్రజాస్వామ్య

# ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి



### ప్రజాస్వామ్య ప్రభుత్వం సక్రమంగా నడవాలంటే ఓటర్లే కీలకం

### ఓటు నమోదు శాతాన్ని పెంచాలి

### తల్లి లాంటి ఓటును అమ్ముకొని మోసపోవద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### అదాలత్ జంక్షన్‌లో మానవహారం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వారు కోరుకునే సుస్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా య క్ అన్నారు. శుక్రవారం అదాలత్ జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మానవహారం ప్రతిజ్ఞ అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సమర్థత, పారదర్శకత, బాధ్యతాయుతంగా, జవాబుదారితనం కలిగిన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఓటరు మాత్రం నాయకులిచ్చే కానుకలు, డబ్బులకు లొంగకుండా తల్లి లాంటి ఓటును అమ్ముకొని మోసపోవద్దని తెలిపారు. తాత్కాలిక అవసరాలకు లొంగి పోయి ఓటు వేస్తే ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందని చెప్పారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం సక్రమంగా నడవాలంటే ఓటర్లే కీలకమని తెలిపారు. ఆలోచించి , ఆత్మశోధన చేసుకొని ఓటు వేయాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో శారీరక



దివ్యాంగులు, చూపు లేని బధిరులకు వారి ఓటు హక్కును వినియోగించ కొనుటకు వీల్ చైర్ , ర్యాంపు సంకేత భాష ,బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్ లాంటి సౌకర్యాలు, వయో వృద్ధులకు వాలంటీర్ల సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నోడల్ అధికారులు క్షేత్ర స్థాయి అధికారులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలుజరుగుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిం చి సమాచారం అందించాలని అన్నారు. జిల్లా సాంస్కృతక సారథి కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఓటు ఫర్ స్యూర్, నేను తప్పకుండా ఓటు వేస్తాను లాంటి నినాదాలతో అదాలత్ ప్రాంతం మారుమోగింది. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు గాలిలోకి బెలూన్ల ను వదిలారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, రాధిక గుప్త, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్డిఓ నాగ పద్మిని, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో కాపలా ఉండే భద్రత బలగాలు మావోలపై ఉసి గొలుపుతున్నారు

చిట్యాల, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: ఆదివాసుల హక్కుల కోసం పోరాడుత ున్న మావోయిస్టులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిహద్దులో కాపలా ఉండే భద్రతా బలగాలను పంపి ఎన్ కౌంటర్ల పేరుతో చంపుతున్నారని పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు మదన కుమారస్వామి బంధు మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మలు శుక్రవారం అన్నారు. ఎదురు కాల్పులలో మృతి చెందిన బస్టర్ ఉత్తర డివిజన్ కమిటీ నాయకులు సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్, అదిలాబాద్ జిల్లా బూత్నూరు ట్రెండు గ్రామానికి చెందిన సుమన అలియాస్ రజిత మృతదేహాలు చల్లగరిగ గ్రామానికి శుక్రవారం చేరుకోగా వారు నివాళులర్పించారు.చత్తీస్ ఘడ్ లోని కాంకేర్ జిల్లా చోటాబేటీయా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఈ నెల 16న జరిగిన ఎదురు కాల్పులలో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలలో జయశంకర్ జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన సుధాకర్ రజిత దంపతలు అసువులు బాసిన మావోయిస్టు నేతల మృతదేహాలకు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాలను సుధాకర్ స్వగ్రామమైన చల్లగరిగకు శుక్రవారం తీసుకు వచ్చారు. గ్రామస్తులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మావోయిస్టు నేతల మృత దేహాలపై ప్రజా సంఘాల నేతలు ఎర్రజెండాను కప్పి విప్లవ గీతాలు పాడి నివాళులర్పించారు. క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం గ్రామానికి చెందిన పాస్టర్ మృతుడు సుధాకర్ తల్లి రాజ పోషమ్మతో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం అంతిమ యాత్ర ప్రారంభమైంది. గ్రామ కూడళ్ల మధ్య నుండి సాగిన అంతిమ యాత్రలో గ్రామస్తులు, బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మావోయిస్టు నేతలకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామ శివారులో సుధాకర్ రజిత దంపతుల మృత దేహాలను అశ్రునయనాల నడుమ కన్నీటి వీడ్కోలు పలికి ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో పౌరక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, అమరుల బంధు



మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యక్షురాలు శాంతక్క, రాష్ట్ర కమిటీ సభ్యురాలు శోభ, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజ గోపాల్, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు బాల సాని రాజయ్య, ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాది సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు అంజన్న, హుస్సేన్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్, సింగిల్ విండో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, పుట్టపాక మహేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, విరసం నాయకుడు శాఖమూరి రవీందర్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధు మిత్రులు పాల్గొన్నారు. ఆదివాసుల సంపదను ఆదాని అంబానీలకు దోచి పెట్టేందుకే తెలంగాణ సమీపన ఉన్న చత్తీస్గ ఘడ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల అటవీ ప్రాంతాలలో వేల సంవత్సరాలుగా అడవులను పై జీవన సాగిస్తున్న ఆదివాసుల హక్కులు సంపదలను కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీలకు దోచి పెట్టేందుకే పని చేస్తుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కుమారస్వామి బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ లు అన్నారు. ఆదివాసి ప్రాంతాల లో ఉన్న వనరులను వల్ల చతీస్ ఘడ్, కాంకేర్, బీజాపూర్, సుక్మా జిల్లాల ప్రాంతాలలో ఉన్న వనరులను వారి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా పెద్ద ఎత్తున కేంద్ర బలగాలను బేస్ క్యాంప్ లో ఏర్పాటు చేస్తూ ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నారన్నారు. గత 30 40 ఏళ్లలో ఎన్నడు లేని విధంగా కిలోమీటర్ కు రెండు చొప్పున కేంద్ర బలగాలను దించి సరి హద్దు భద్రత కాపలా ఉండే భద్రత బలగాలను సైనికుల క్యాంపులను ఏర్పాటు చేసి ఆదివాసులను దూరం చేయడానికి ఈ నెల 16న కాంకేర్ అడవుల్లో కేంద్ర బల గాలు గాలింపుల పేరుతో 29 మంది మావోయిస్టులను పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు. 2024 సంవత్సరానికి మావో రహిత రాష్ట్రంగా చత్తీస్ ఘఢ్ ను చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమీషా అనడం సిగ్గు మాలిన చర్యగా అన్నారు. పోలీసు బలగాలు చేస్తున్న ఎన్ కౌంటర్లు అన్ని బూట కమేనని అక్కడి ప్రజలను భయపెట్టేందుకే యుద్ధ వాతావరణం కల్పిస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న యుద్ధకాండను నిలిపివేయడానికి సమాజంలో ఉన్న మేధావులు పౌరహక్కుల సంఘం నాయకులు ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , నారాయణ గిరి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి ధ్యానం కొనుగోలు ప్రక్రియ కు సంబంధించి పలు వివరాలను అధికారులను , ధాన్యంకొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరా లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రోజు ఎంతెంత ధాన్యం వస్తుందనే వివరాలతో పాటు తేమ శాతం, గన్నీ సంచులు, తూకాలు , కొనుగోలు చేసిన ధాన్యం వివరాల నమోదు, ఏర్పాట్ల వివరాలను కలెక్టర్



అధికారులను , నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. తనిఖీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, అసి స్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డిఆర్డిఓ నాగ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలు ముఖ్య కార్యకర్తల సమావేశం



వర్ధన్నపేట.ఏప్రిల్19(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలంలోని భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం కట్ర్యాల శక్తి కేంద్రం పరిధిలోని మూడు బూత్ సంబంధించిన కమిటీలు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జ్ చెంగల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఇల్లందుల సుదర్శన్ పాల్గొన్నారు .

అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ఆరూరి రమేష్ కి గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పనిచేయాలి అనే విషయాలపై పార్టీ సూచనలు ఇస్తూ స్థానిక నాయకుల నుండి స్థానిక కార్యకర్తల నుండి వారి సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది.స్థానిక బూతు స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని నరేంద్ర మోడీ కి దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేరు ప్రఖ్యాతలు, ఆరూరి రమేష్ గెలుపుకు ఉపయోగపడతాయని మన వరంగల్ పార్లమెంటు నుండి మోడీ కి కానుకగా ఆరూరు రమేష్ ని పార్లమెంటుకు పంపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ కుందూరు మహేందర్ రెడ్డి, గుడ్ల సుభాష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి కుందూరు మల్లారెడ్డి బూత్ అధ్యక్షులు ఏలపాటి తిరుపతిరెడ్డి బండారి ప్రశాంత్ చిర్రాకేష్ మరియు బూత్ కమిటీ సభ్యులు నాంపల్లి కుమార్ ఇటికాల ప్రశాంత్ పింగిలి నరేందర్ రెడ్డి ఎలా ఎలపాటి రాజిరెడ్డి కంజర్ల కనకయ్య బూత్ కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

### ఇద్దరిపై కేసు నమోదు

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 19 మెజర్ న్యూస్ సూర్య: మండలంలోని మల్లయ్య పల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై శుక్రవారం వెంకటాపూర్ ఎస్ ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జాటోత్ సరోజన, జాటోత్ జ్యోతి గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని తెలుసుకొని వారి వారి గుడుంబా స్థావరాలపై దాడి చేసి 15 లిటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని, 400 లిటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు.ఎస్ ఐ రాజు మాట్లాడుతూ. గ్రామాల్లో గుడుంబా అమ్మడం, తయారు చేయడం చటరీత్యా నేరమని అన్నారు.ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవాలి

### అగ్ని మాపక అధికారులు



వర్ధన్నపేట.ఏప్రిల్ 19(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని ఫైర్ అధికారులు వారోత్సవాలను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని థియేటర్ ను సందర్శించి థియేటర్ లో ఫైర్ సేఫ్టీ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు, శ్రేణులు



వర్ధన్నపేట.ఏప్రిల్19(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని 203 బూత్ (3వ వార్డు )లో వరంగల్ ఎం పి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కొరకు బీజేపీ నాయకులు. కార్యకర్తలు, ఇంటిఇంటి ప్రచారం చేశారు, గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చెయ్యాలని వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని 3వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం తెలిపారు ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం,203 బూత్ అధ్యక్షులు గిరిప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జి విక్కీ, దినేష్, వేణు, గణేష్, అశోక్,శ్రీనివాస్,నజీర్,అఖిల్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

## అటవీ జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు

### ఎస్ఐ తమాషా రెడ్డి హెచ్చరిక



భూపాల్ పల్లి రూరల్ (పలిమెల) ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య : పలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీజంతుల కోసం విద్యుత్తు తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని పలిమల ఎస్సు తమాషా రెడ్డి పేర్కొన్నారు. అటవీ జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలను అమర్చిన ఆరుగురు వ్యక్తులకు పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ జరిగిందని తెలిపారు. కామన్ పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో పలుచోట్ల జంతువుల కోసం ఉచ్చులు ,విద్యుత్ తీగలను ఏర్పాటుచేసిన ఆరుగురిని పలిమెల తహసిల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచికతో బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్సు తమాషా రెడ్డి మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ఎంపీ ఎలక్షన్స్ జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు అడవి ప్రాంతంలో పోలీసు బలగాల ఆధ్వర్యంలో కూంబింగ్ నిర్వహించడం జరుగుతుందని , అడవి శాఖ అధికారులు అడవి ప్రాంతంలో విధులు నిర్వహిస్తుంటారని గతంలో కూంబింగ్ చేస్తున్న సమయంలో జంతువుల కొరకు విద్యుత్ తీగలు అమర్చగా విద్యుత్ తీగలు పోలీస్ కానిస్టేబుల్ కాళ్లకు తగిలి అతను చనిపోయిన సంఘటనను గుర్తు చేశారు. ఈ సంఘటనను ఉద్దేశించి అడవి జంతువుల కోసం తీగలు అమర్చినట్లయితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అడవి జంతువుల కొరకు ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చిన, ఉచ్చులు అమర్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సు తమాషా రెడ్డి తెలిపారు. ఈ విషయంలో ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు.

## ప్రభుత్వ విప్, రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌ను కలిసిన తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తొర్రూర్ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ ( సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో జన జాతర సభ శుక్రవారంమహబూబాబాద్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకువచ్చిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ , మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ల ను తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకట్ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్ లు జన జాతర సభకు హాజరైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను శాలువాతో సన్మానించారు.

# కడియంది నీతిలేని చరిత్ర

### అధికారం ఎక్కడ ఉంటే అక్కడ కడియం శ్రీహరి

### రాజకీయ జన్మ ఇచ్చిన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు

### వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

### తండ్రి రాసిచ్చిన స్క్రిప్టును కావ్య చదువుతుంది

### మాదిగ జాతి నాయకుల ఎదుగుదలను అడ్డుకున్న కడియం

### వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: కడియంది నీతిలేని చరిత్ర అని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అని అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులో గల బిజెపి పార్లమెంటరీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ కడెం శ్రీహరి నీటి లేకుండా అధికారం ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పదవులు అను భవిస్తూ వారికి వెన్నుపోటు పొడుస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకుం టున్నాడని అన్నారు. రాజకీయ జన్మనిచ్చిన ఎన్టీఆర్ నువ్వెందుకు పోటు పొడిచి చంద్రబాబుతో చేతులు కలిపి మంత్రి పదవులు పొందాడని అన్నారు.పదేండ్లు మంత్రి పదవి ఇచ్చిన టిడిపి అధినేతను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు తెచ్చుకుని పదవి కోసం బిఆర్ఎస్ లో చేరిండుబీఆర్ఎస్ అధికారం పోగానే మళ్ళీ పదవి, పైసల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యకుండా కాంగ్రెస్ లో చేరిండు అని విమర్శించారు.కడియం శ్రీహరి మాటల్లోనే నీతి ఉంటది. చేతల్లో అంతా గబ్బు, గలీజు పనులే ఉంటాయి అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్ లో ఎన్నికల ఖర్చు పేరిట పైసలు తెచ్చుకుని రాత్రికి రాత్రి కాంగ్రెస్ లో చేరిండు అన్నారు.కడియం శ్రీహరి పైసల కోసం చెయ్యని అవినీతి లేదు. పదవి కోసం చెయ్యని కక్కుర్తి పని లేదు.కడియం శ్రీహరి నీ మాటలు, వేషాలు, ఆరోపణలు చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయి అన్నారు.మాదిగ జాతికి అడుగడుగునా అన్యాయం చేస్తున్నావని మాదిగ జాతి మొత్తం పార్టీలకతీతంగా నిన్ను ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పుకోలేని కడియం వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడు అన్నారు. నిత్యం నీతి నిజాయితీ గురించి మాట్లాడే కడియం శ్రీహరి ఏ వ్యాపారాలు చేయకుండా ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎలా పోటీ చేశాడు ఆస్తులు ఎలా సంపాదించాడని ప్రశ్నించారు.మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాలా బిజెపి అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కోండెటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రబారి మురళిధర్, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జ్ ప్రదీప్ రావు, పార్లమెంటరీ కన్వీనర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



# వనం వీడి జనంలోకి రండి

# మావోయిస్టులకు తాడ్వాయి పోలీసుల పిలుపు

### ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఆదుకుంటాం

### పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

తాడ్వాయి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ సూర్య : మావోయిస్టులు వనం విడిచి జన జీవన స్రవంతిలోకి రావాలని పస్ర సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సు శ్రీకాంత్ రెడ్డి లు మావోయిస్టులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ తల్లి బతుకమ్మను, బంధువులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ఇటీవల చత్తీస్గఢ్ లోని పరిణామాల దృష్ట్యా వనం వీడి జనంలోకి రావాలని, వృద్ధాప్యంలో తనను చూసుకోవడానికి తన కొడుకు బడే చొక్కారావు తిరిగి ఇంటికి రావాలని, అతని తల్లి బత్కమ్మ కోరినట్లు





చెప్పారు.అంతే కాకుండా పోలీస్ ఉన్నతాధికారుల నుంచి కూడా అన్నివిదాల సహయ సహకారాలు అందిస్తామని ఆమె కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించారు. కాల్వపల్లి గుత్తి కోయలతో మాట్లాడి గూడాలలోకి కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని చట్టరీత్యా చర్యలు తీసుకోబడతావని అన్నారు.ఈ కార్యక్రమంలో పస్ర సిఐ శంకర్,తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది సాంబయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.